మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట

# వార్త పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన చైర్మన్, కమిషనర్



ట్రాక్టర్ ద్వారా మట్టిని తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

**గద్వాల ప్రతినిధి మే 20 ప్రభాతవార్త:** గద్వాల పట్టణంలో పడకేసిన పాలన అని వార్త దినపత్రికలో వచ్చిన వార్తకు గద్వాల మున్సిపల్ చైర్మన్ కేశవ్, కమిషనర్ శంకర్ సింగ్ లు సోమవారం స్పందించారు. జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ ప్రజల విజ్ఞప్తిని గమనించి వార్త పత్రికలో వచ్చిన కథనానికి వెంటనే స్పందించి వర్షపు నీటి కారణంగా రోడ్డు పై ఉన్న మట్టిని తొలగించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ కి మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్‌కి, మున్సిపల్ అధికారులకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు, గద్వాల పట్టణ ప్రజలు వార్త పత్రిక ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. వార్త పత్రికలో వస్తున్న వరుస కథనాలకు స్పందిస్తున్న మున్సిపల్ చైర్మన్ కి మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్‌కి, వార్త రాసిన విలేకరులకు పట్టణ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనది.

# తెలంగాణ ఖ్యాతి ప్రపంచానికి చాటాలి..

**జ్యోతిరెడ్డి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 20 ప్రభాతవార్త :** హాకీ క్రీడాకారిణి జ్యోతిరెడ్డి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి తొలిసారిగా భారత హాకీ జట్టుకు ఎంపికైన తొలి తెలంగాణ అమ్మాయి జ్యోతిరెడ్డి భారతదేశ హాకీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఒలింపిక్ క్యాంపుకు ఎంపికైనందున ఆయన ఆదివారం హైదరాబాద్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆమెను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాకీ క్రీడలో రాణించాలని తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వి. చాముండేశ్వర్‌నాథ్, హెచ్‌సిఎ అధ్యక్షులు ఎ. జగన్‌మోహన్‌రావు, రఘునందన్‌రావు, ప్రముఖ సినీ దర్శకుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారిణి జ్యోతిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**మక్తల్,మే 20 ప్రభాతవార్త :** మక్తల్ మండలం లింగంపల్లి గ్రామంలో బీరప్ప బండారు మహోత్సవంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని కురువ సోదరులు బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్న సందర్భంగా వారిపై బండారు తల్లి భక్తిని కురువ సోదరులు సుదూర ప్రాంతాల నుండి లింగంపల్లికి వచ్చి బండారు మహోత్సవాలను భక్తులు శ్రద్ధగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవరి మల్లప్ప, ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



బండారు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కొల్లంపల్లి గ్రామంలో దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే**



దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే

నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో వెలసిన కథల్ హుస్సేన్ దర్గాను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్శించుకున్నారు. సాయిరెడ్డి విందులో పాల్గొని తదనంతరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీహరి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్‌గౌస్, మాజీ ఎంపిపి చంద్రకాంత్‌గౌడ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, జలీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి బీచుపల్లి

# ఆంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలు

**21వ తేదీ నుండి 25వరకు జరగనున్న ఉత్సవాలు**

**ఇటిక్యాల,మే 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 44వ నంబర్ జాతీయ రహదారి పక్కన బీచుపల్లి పుణ్య క్షేత్రంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 21వ తేదీన 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ రామన్‌గౌడ్ తెలిపారు. బీచుపల్లి పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి భక్తులకు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా కొలిచే శ్రీ ఆంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుండగా దాదాపు నెల రోజుల దాకా కొనసాగుతాయి. బ్రహ్మోత్సవాలకు జోగులాంబ జిల్లా కేంద్రం, చుట్టుపక్కల గ్రామాల నుండి పెబ్బేరు, కొత్తకోట వంటి ప్రాంతాల నుండి కూడా భక్తులు బ్రహ్మోత్సవాలకు చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులతో కలిసి తరలివస్తారు. భక్తులు మొక్కుబడిగా దాసంగాలు నిర్వహిస్తుంటారు.



44వ నంబర్ జాతీయ రహదారి పక్కన ఆలయ ముఖద్వార ఆర్చి (ఆంజనేయస్వామి మూల విరాట్)

**జాతర బ్రహ్మోత్సవాల వివరాలు...** 21వ తేదీ మంగళవారం పంచామృతాభిషేకం, ధ్వజారోహణము, బలిహరణము, రాత్రి తెప్పోత్సవం, 22న పంచామృతాభిషేకం, స్వామివారి ఉపనయనం, రాత్రి ప్రభోత్సవము, 23న పంచామృతాభిషేకం, సీతారామ కళ్యాణం, అనంతరం బలిహరణము, హోమం, కుంభం రాత్రి 10 గం.లకు స్వామివారి రథోత్సవం, 24న పంచామృతాభిషేకం, చౌకిసేవ, బలిహరణము, ప్రభోత్సవం 25న అమృత స్నానం, పంచామృతాభిషేకం, పల్లకిసేవ వంటి పేజా కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఈఓ తెలిపారు. అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయంలో దర్శనం కల్పించేందుకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఆలయ ఈఓ రామన్‌గౌడ్ తెలిపారు.

## ఎత్తిపోతల పథకాల..

# పునరుద్ధరణ..!

**ప్రతి ఆయకట్టు రైతులకు సాగునీరు**
**ఎత్తిపోతల పథకాల పరిశీలన**
**దేవరక్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



ఎత్తిపోతల పథకాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**కొత్తకోట మే 20 ప్రభాతవార్త :** ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరణకు తగిన చర్యలు తీసుకుంటామని దానికింద సాగయ్యే ప్రతి ఆయకట్టు రైతులకు సాగునీటిని అందిస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మదనపురం మండల కేంద్రంలోని పలు ఎత్తిపోతల పథకాలను పరిశీలించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వైఖరి, మాజీ ఎమ్మెల్యే ఆలసత్వం కారణంగా శిథిలావస్థలో ఉన్న ఎత్తిపోతల పథకాలు.

రామన్‌పాడ్ ఎత్తిపోతల 1
రామన్‌పాడ్ ఎత్తిపోతల 2
శంకర్ సముద్రం ఎత్తిపోతల
సరళ సాగర్ ఎత్తిపోతల

కురుమూర్తి రాయ ఎత్తిపోతలను పరిశీలించి వాటి కింద ఉన్న మోటార్లను స్థానిక రైతులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ఎత్తిపోతల పథకాలు, వాటి కింద ఉన్న సుమారు పదివేల ఎకరాలు బీడు పడ్డాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కనీసం ఎత్తిపోతల పథకాలను పట్టించుకోలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి , మోటార్లకు రిపేర్లు చేయించి, అవసరమైన చోట్ల కొత్త మోటార్లు బిగించి ఆయకట్టు రైతాంగానికి నీరందిస్తామని పేర్కొన్నారు. వీటితో పాటు గత ప్రభుత్వంలో నామమాత్రంగా ప్రారంభించిన పేరూరు ఎత్తిపోతలను సైతం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయించి, ఆయకట్టు రైతులకు అందిస్తామని తెలిపారు. అదే విధంగా తాగునీటి అవసరాల కోసం తమ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి జూరాలకు 1టియంసి నీటిని విడుదల చేయించుకున్నామని, ఇది తమ ప్రభుత్వం నిబద్ధత అని తెలిపారు. ఈ సందర్భంగా జియంఆర్ కర్ణాటక ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల అధ్యక్షులు నాగన్న, ఎంపీపీ పద్మావతమ్మ, జగదీశ్, కృష్ణ, రాములు, చుక్క మహేశ్, హన్మన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై దృష్టి..!

**లోతట్టు వరద ప్రభావిత ప్రాంతాల్లో**
**పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్**
**వరద నీరు ఇళ్లలోకి చేరకుండా చర్యలు**
**పారిశుద్ధ్య చర్యలకు ఆదేశం**



**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 20 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీపై చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించారు. మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల్లో గత మూడు రోజులుగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ పర్యటిస్తున్నారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వరద నీరు ఎట్టి పరిస్థితుల్లో కాలనీలోకి ఇండ్లలోకి చేరకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. వరద నీరు ట్యాంక్ బండ్‌లోకి వెళ్లేలా చర్యల ముమ్మరం చేశారు. వరద ప్రభావిత పారిశుద్ధ్య చర్యలు నిరంతరం చేపట్టాలని నీరు నిల్వకుండా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సిబ్బందితో కలిసి ఆయా వార్డులో పర్యటిస్తూ తక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

35,37 వార్డుల్లో పర్యటన....

రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని కాలనీల వాసులు ముంపుకు గురి కాకుండా, ముందస్తు చర్యగా గండ్లోని చెరువు వర్షపు నీటి వరద సులువుగా పోయే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట కౌన్సిలర్లు స్వప్న లక్ష్మణ్ యాదవ్, జాజిమొగ్గ నర్సింహులు, చిన్న, అంజాద్, రాములు యాదవ్ ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.





వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్



జిల్లా వైద్య శాఖ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి మే 20 ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమీక్షిస్తూ , ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కొత్తగా ఏర్పాటైన ఉండవెల్లి, కేటి దొడ్డి, ఎర్రవల్లి మండలాలలో పిహెచ్‌సి ల ఏర్పాటుకు స్థలాలను గుర్తించి కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు భవనాలలో కొనసాగుతున్న సబ్ సెంటర్ల వివరాలు కూడా తెలియపరిచినట్లయితే , కొత్త భవన నిర్మాణాలకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో చేపడుతున్న రాష్ట్ర, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన టీబి, లెప్రసీ, మలేరియా, ఎయిడ్స్ , ఇమ్యూనైజేషన్, మాత శిశు సంరక్షణ, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల పట్ల చేపడుతున్న చర్యలపై వైద్య అధికారులతో సమీక్షించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు స్కానింగ్ సెంటర్లు, తదితరులు రిజిస్ట్రేషన్ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యధికారిని డాక్టర్ శశికళ, ఉప వైద్యధికారి సిద్ధప్ప,వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను చట్టప్రకారం పరిష్కరిస్తాం..



ఫిర్యాదులు సమస్య వింటున్న అడిషనల్ ఎస్.పి

**వనపర్తి ప్రతినిధి మే 20 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వనపర్తి జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ అయిన గద్వాల ఎస్పీ రితిరాజ్ ఐపీఎస్ ఆదేశానుసారం వనపర్తి అడిషనల్ ఎస్.పి శ్రీ రామదాసు తేజవత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది సోమవారం జిల్లా నలుమూలల నుండి మొత్తం 14 ఫిర్యాది దారులు రావడం జరిగినది పరస్పర గొడవలు 36, భార్యభర్తల ఫిర్యాదులు 04, భూ తగాదా ఫిర్యాదులు 04 వచ్చాయి.

## సామాన్యులకు అండగా ఉండాలి..

**మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 20 ప్రభాతవార్త :** ఎస్పీ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, ఆయా మండలాలు రెవెన్యూకు సంబంధించిన కేసులను సదరు కార్యాలయాలకు పంపించాలని మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ సూచించారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులలో భాగంగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు -మిగతా2లో..

# మద్దిగట్లలో ఘనంగా బీరప్ప ఉత్సవాలు..!!

**-పాల్గొన్న ఎమ్మెల్యే**
**జీఎంఆర్,ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి..**
**-డోలు,డప్పుల మోతతో మార్మోగిన మద్దిగట్ల..**
**-బోనాలతో మహిళల ఊరేగింపు,ప్రదర్శన..**
**-కొమ్ములు తిరిగిన పొటేళ్లతో**
**కుర్వ సంఘం సభ్యుల ఊరేగింపు..**





మద్దిగట్లలో బీరప్ప ఉత్సవాల్లో డోలు వాయిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్,పాల్గొన్న ఎంపిపి కదిరే





బీరప్పకు బోనాల ఘటాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు,పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్,ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,కేసీ రెడ్డి,రవీందర్‌రెడ్డి తదితరులు

**భూత్పూర్,మే 20,ప్రభాతవార్త :** కుర్వ సంఘం సభ్యులు,కుర్వకులస్థులు ఏటా ఎంతో ప్రతిష్టాత్మకంగా,సాంప్రదాయంగా జరిపే తమ ఆరాధ్య దైవం బీరప్ప ఉత్సవాలు భూత్పూర్ మండలం మద్దిగట్లలో సోమవారం ఎంతో ఘనంగా ఆరంభమయ్యాయి.కురుమలు తమ సాంప్రదాయ దుస్తులు,కాళ్ల గజ్జెలతో డోలు,డప్పుల మోతతో దరువేసుకుంటూ,బీరప్పకు నైవేద్యంగా సమర్పించే కొమ్ములు తిరిగిన పొటేళ్లతో భారీగా ఊరేగింపు నిర్వహిస్తే,మహిళలు బోనాలతో బీరప్ప దేవాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు.ఈ ఉత్సవాలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎఆర్), భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో పాటు బీజేపీ రాష్ట్ర నాయకుడు రవీందర్‌రెడ్డి ఇతర నాయకులు దెంది లక్ష్మికాంత్‌రెడ్డి,తమన్నగౌడ్, కుర్వసంఘం గ్రామ అధ్యక్షుడు రాజమల్లయ్యతో పాటు భారీ సంఖ్యలో మహిళలు,చిన్నారులు, గ్రామస్తులు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# చరిత్రను సృష్టించాలి..!

**హెచ్‌సిఎ నిపుణులతో శిక్షణ ఇప్పిస్తాం**
**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**
**మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్‌తో కలిసి ప్రశంసా పత్రాలు అందజేత**

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 20 ప్రభాతవార్త :** క్రికెట్‌లో మహబూబ్‌నగర్ క్రీడాకారులు చరిత్రను సృష్టించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్రికెట్‌పైన మమకారంతో గత కొన్ని రోజులుగా ఎంతో విలువైన సమయాన్ని వినియోగించుకుని, శిక్షకుల చేత క్రికెట్‌లో ఎన్నో మెళకువలు నేర్చుకున్న మీ అందరికి భవిష్యత్తులో క్రికెట్‌లో రాణించేందుకు ఉపయోగం ఉంటుందని ఆయన చెప్పారు. మనజిల్లాకు రాష్ట్ర రాజధాని అతి సమీపంలో ఉంది. అవసరమైతే హెచ్‌సిఎ ద్వారా నిపుణులైన కోచ్‌ల చేత నాణ్యమైన శిక్షణ ఇప్పించే విధంగా ప్రయత్నం చేస్తానని ఆయనహామీ ఇచ్చారు. ఇప్పటికే హెచ్‌సిఎ అధ్యక్షులు జగన్‌మోహన్‌రావుతో సంప్రదించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా క్రికెట్ మైదానాన్ని పెంచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని హైదరాబాద్ స్థాయిలో క్రికెట్‌ను ఇక్కడ అభివృద్ధి చేసుకుంటే ఎంతో మంది క్రీడాకారులకు అవకాశం కల్పించే వాళ్లం అవుతామని ఆయన చెప్పారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్‌తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, చీఫ్ ప్యాట్రన్ మనోహర్‌రెడ్డి, రాజశేఖర్, సురేష్, కృష్ణమూర్తి, కౌన్సిలర్లు పాపారాయుడు, జాజిమొగ్గ నర్సింహులు, మోతిలాల్, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, రాజేందర్‌రెడ్డి, గట్టు వెంకట్‌రెడ్డి, కోచ్ అబ్దుల్లా, గోపాలకృష్ణ, మన్నన్, అబిద్, సాయికుమార్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి




క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**పెబ్బేరు మే 20 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన దేవర్ల మషన్న (92) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. రామచంద్రారెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. మానవత దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే మృతుని కుటుంబానికి మేఘన్న అభయ హస్తం ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్ , కాంగ్రెస్ కార్యకర్తలు పిట్ట నాగేంద్రం ,ఆటో బాలస్వామి, పిట్ట రాముడు, దేవర్ల నాగేంద్రం, దేవర్ల బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలన అందరి బాధ్యత

**టీబి నియంత్రణ అధికారి డాక్టర్ వంశీకృష్ణ**



**పెబ్బేరు మే 20 ప్రభాతవార్త :** క్షయ వ్యాధి నిర్ములన అందిరి బాధ్యతని టీబి నియంత్రణ జిల్లా ఇంచార్జి అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం క్షయ వ్యాధి నియంత్రణ పై ఆరోగ్య వైద్య సిబ్బందికి శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు, వ్యాధి తీవ్రత, నిర్ధారణ పరీక్షలు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఉచిత వైద్యసేవలను వివరించారు. ప్రజల్లో కూడా అవగాహన పెరిగితే ప్రాథమిక దశలోనే వ్యాధిని అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జోషి, భాసిత్ ఖాన్ , హెల్త్ సూపర్ వైజర్ స్టాఫ్, హెల్త్ అసిస్టెంట్‌లు , ఏఎన్ఎంల ,టిబి స్టాఫ్ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా డివి చారి



**మక్తల్,మే 20 ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ మక్తల్ భీమా నూతన అధ్యక్షుడుగా 2024,25 సంవత్సరానికి గాను డివి చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్త శ్రీనివాస్ గుప్తా ఎన్నికల అధికారిగా వ్యవహరించగా సీనియర్ సభ్యులు చంద్రకాంత్‌గౌడ్, బి. కొండయ్య తదితరుల సమక్షంలో ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా సభ్యులందరూ ఏకగ్రీవంగా డివి చారిని నూతన లయన్స్ క్లబ్ మక్తల్ భీమా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు డివి చారికి ధన్యవాదాలు తెలిపారు. జులై నెలలో నూతన అధ్యక్షుడిగా డివి చారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షుడు అంబదాస్ రావు, సెక్రెటరీ మఠం వాదిరాజ్, కోశాధికారి అంజన్ ప్రసాద్, ఎ. రవికుమార్, అనుగొండ శ్రీనివాసులు, వీరేశం, కోళ్ళ వెంకటేష్, సత్యాంజనేయులు, గవినోళ్ళ జైపాల్‌రెడ్డి, సుగురు జైపాల్‌రెడ్డి, ఆడెం శ్రీనివాస్, కట్టా వెంకటేష్, అంజిరెడ్డి, రాకేశ్, సాయిజ్యోతి, వెంకటయ్య, సుజాత టీచర్, అరుణ టీచర్, జయశ్రీ టీచర్ పాల్గొన్నారు.

## అర్జున్‌రాజ్‌కు నివాళులర్పించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



**మక్తల్,మే 20 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రంలో బహుజన రాజకీయాల వ్యాప్తితో ఓటు చైతన్యంతో బహుజన రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడమే అన్నింటికి పరిష్కారంగా భావిస్తూ ఆచరణాత్మక రాజకీయ కార్యాచరణ తీసుకుని గ్రామ గ్రామాన బహుజన వాదాన్ని ప్రచారం చేస్తూ నడిచి నిలిచిన తొలితరం అసాధారణమైన వ్యక్తులలో అర్జున్‌రాజ్ ఒకరని చెప్పడంలో అతిశయోక్తి కాని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య, బాబు జగ్జీవన్‌రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత ఆస్తులు సృష్టించుకోకుండా, తన శ్రమను ధారపోసి నిస్వార్థంగా జీవించారని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిన్న హన్మంతు పేర్కొన్నారు. అర్జున్‌రాజ్ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోరి మారెప్ప, పోర్ల హన్మంతు, అంబేద్కర్ సంఘం సహాయ కార్యదర్శి దోగి గణేష్, నాని, బిఆర్ఎస్ నాయకులు జుట్ల సాగర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 20 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... రేవల్లి మండలం తలుపునూరు గ్రామానికి చెందిన పిట్టల బీసయ్య(55) గత సంవత్సరం క్రితం బ్రతుకు దెరువు కోసం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి వచ్చి జిల్లా కేంద్రంలోని 16వ వార్డులో నివాసం ఉంటూ రోజు వారి కూలీగా మేస్త్రీ పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఇంటి ప్రక్కల గల నాగిరెడ్డి ఇంటికి పెళ్లి పందిరి కోసం ఇనుప పైపులు బిగించారని, పైపులు తీసుకొనిపోయే క్రమంలో నాగిరెడ్డి ఇంటి పైకప్పు సమీపంలో విద్యుత్ తీగలు ఉండటంతో ఇనుప పైపులు విద్యుత్ వైర్లకు తగలడంతో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై పిట్టల బీసయ్య అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య శాంతమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. నాగిరెడ్డి కారణంగానే తన భర్త చనిపోయాడని తమకు న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. భార్య శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

## కులగనన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి..

**బిజెపి మండల నాయకులు రాజమౌళి ముదిరాజ్**



**కొత్తకోట మే 20 ప్రభాతవార్త :** కులగనన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి మండల నాయకులు రాజమౌళి ముదిరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కులాల వారీగా జనాభా లెక్కలు తీసి బీసీ రిజర్వేషన్లు 40 శాతం పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకే సర్పంచ్ ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. బీసీలకు ప్రతిసారి కాంగ్రెస్ , బిఆర్ఎస్ ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని మండిపడ్డారు బీసీలు అన్ని రంగాల్లో వెనుక ఉన్నారని రాజకీయంగా విద్యాపరంగా ఈ ప్రభుత్వాలు అనగాతొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బీసీ గనన జరిగితే తప్ప బీసీలకు న్యాయం జరగదని అందుకే గనన జరిగించి రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బండారు రాధాకృష్ణ దశ దినకర్మ

**దశ దినకర్మ లో పాల్గొన్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మే 20 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బండారు రాధాకృష్ణ వారి దశ దినకర్మలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది చిన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులను మాట్లాడి పరామర్శించడం జరిగింది. వారికి భరోసా కల్పించి మీ కుటుంబానికి మేము ఎల్లప్పుడు అండగా ఉంటాము అని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ , చెన్నరాములు, రాగి వేణు, పరుశురామ్, పెబ్బేరు మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, దాసరాజుల భాస్కర్, జానంపేట నాగరాజు, గడ్డం వినోద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేశాం..

## అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్





డిప్పు ద్వారా ఉద్యోగులను ఎంపిక చేస్తున్న అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

**గద్వాల ప్రతినిధి మే 20 ప్రభాతవార్త:** గద్వాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేసేందుకు వివిధ పోస్టులకు వచ్చిన దరఖాస్తుల నుంచి అర్హులైన అభ్యర్థులను నిబంధనల ప్రకారం ఎంపిక చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తెలిపారు. సోమవారం గద్వాలలోని పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద ఆయా పోస్టులకు సంబంధించి జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షుడు , జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశాల మేరకు అధికారులు అభ్యర్థులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. ఔట్ సోర్సింగ్ విధానంలో ఎంపిక చేసేందుకు మొత్తం 24 పోస్టులకు గాను 2370 మంది దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు. ఇందులో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు 11 ఉండగా 672 మంది ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు 9 కి గాను 1483 మంది, మూడు ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు 201 మంది, ఒక థియేటర్ అసిస్టెంట్ పోస్టుకు 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇందులో రోస్టర్ ప్రకారం రిజర్వేషన్ల వారీగా అభ్యర్థులు మీడియా ప్రతినిధుల సమక్షంలో లాటరీ తీయగా థియేటర్ అసిస్టెంట్ పోస్టుకు ఉషారాణి ఎంపికైంది. ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు భవాని, సమ్రిన్ బేగం, ఎండిసమీర్ ఎంపికయ్యారు. డాటా ఎంట్రీ అపరేటర్ ఉద్యోగాలకు సులోచన రాణి, పూజిత, జయలక్ష్మి, హారిక, లక్ష్మి, శేఖర్ రెడ్డి, సువర్ణ, యశోద, ప్రసాదరావు, శైలజ, భాస్కర్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ కాంతమ్మ, ఎస్సి కార్పోరేషన్ ఈడీ రమేశ్ బాబు, జిల్లా ఉపాధి కల్పన అధికారిని ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## దొంగల బారి నుండి రక్షించండి పట్టణ ప్రజల విజ్ఞప్తి..

**ఆత్మకూరు మే 20 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని వివిధ కాలనీలో ప్రతిరోజు రాత్రి 10 గంటల తర్వాత రాష్ట్రాలకు చెందిన బొలెరో వాహనాల నుండి వచ్చి దొంగతనాలకు పాల్పడుతున్న వారి నుండి రక్షణ కల్పించాల్సిందిగా పలువురు పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రాత్రి 11 గంటల తర్వాత కర్ణాటక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన బొలెరో వాహనాలు పట్టణంలో తిరుగుతూ పందులను మేకలను దొంగతనానికి పాల్పడి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని ఈ విషయంపై పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నామని పలువురు సోమవారం రోజు సోషల్ మీడియా ద్వారా తమ అక్కకు వెళ్లగక్కారు ప్రధానంగా పట్టణంలోని భార్గవి నగరు అశోక్ నగర్ వాల్మీకి నగర్‌లలో మేకలు పందులు కనిపించిన వాటిని కనిపించినట్లే ఆయా రాష్ట్రాలకు చెందిన వాహనాల యజమానుల వాహనాలలో తీసుకెళ్లి విక్రయించుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పట్టణ ప్రాంతంలో ప్రతిరోజు పోలీస్ గస్తీ ఏర్పాటు చేసినప్పటికి దొంగతనాలు జరగడం తమకు ఆందోళన కలిగిస్తుందని సోషల్ మీడియా ద్వారా పట్టణానికి చెందిన ఓ పార్టీకి చెందిన కౌన్సిలర్ సైతం బాధను వెళ్ళకడం విశేషం ఇప్పటికైనా ఆత్మకూరు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి పట్టణంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి దొంగతనాలను నివారించల్సిందిగా పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు ప్రధానంగా రాత్రిపూట శ్రీరామ్ నగర్ స్టేషన్ వెళ్లే ప్రదాన రహదారిపై గొర్రెలు మేకలు, పందులు సంచరిస్తున్న విషయాన్ని గుర్తించిన ఇతర రాష్ట్రాల వారు ప్రత్యేక దృష్టి సారించి ఆ ఏరియాలో కనబడిన వాటిని పురస్కరిస్తున్నట్లు పట్టణ ప్రజలు వాపోతున్నారు.

## కార్యకర్తలకు అండగా బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు వెల్లడి



పిన్నంచర్ల గ్రామంలో నరేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**ఆత్మకూరు మే 20 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండేది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు సోమవారం రోజు ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో బిజెపి కార్యకర్త నరేష్ కుటుంబం గత వారం కురిసిన వర్షాలకు తీవ్రంగా నష్టపోవడంతో లక్ష్మీకాంత్ రెడ్డి బిజెపి నాయకులతో కలిసి వెళ్లి నరేష్ కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు గత వారం కురిసిన వర్షాలకు నరేష్ కుటుంబానికి చెంది ఉన్న ఒకే ఒక ఇల్లు గాలికి నేలకూరడంతో ప్రభుత్వం ఆదుకునేందుకు ముందుకు రాకపోవడమే కాకుండా ప్రచారం ప్రతినిధులు సైతం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు దేశం పనిచేస్తున్న బిజెపి పార్టీలో పని చేస్తున్న ప్రతి కార్యకర్తను ఆదుకునేందుకు గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు బిజెపి ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కమిటీ నాయకులు అనిల్ కుమార్ గౌడ్ దేవరపల్లి ఆంజనేయులు మహేష్ భీమ్ రెడ్డి అశోక్ భూపాల్ యాదవ్ మనోహర్ గౌడ్ నందా మూలమల్ల విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎన్‌లో పాలమూరు బిడ్డకు అవకాశం..

**రాష్ట్ర కార్యదర్శిగా అశ్విని నవదీప్ నియామకం.. ఐఎంకు అనుబంధంగా కొనసాగుతున్న ఎమ్ఎస్ఎన్**



**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 20 ప్రభాతవార్త :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) అనుబంధ విభాగమైన మెడికల్ స్టూడెంట్స్ నెట్‌వర్క్ (యంఎస్ఎన్) రాష్ట్ర కార్యదర్శిగా మహబూబ్‌నగర్‌కు చెందిన వైద్య విద్యార్థి అశ్విని నవదీప్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షులు డా. పి. కాళీప్రసాద్‌రావు, రాష్ట్ర కార్యదర్శి డా. జె. విజయ్‌రావు, రాష్ట్ర కార్యదర్శి డా. జె. విజయ్‌రావు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డా. రాజేంద్రకుమార్ యాదవ్‌లు ఎంఎస్ఎన్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా. కాళీప్రసాద్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న మెడికల్ స్టూడెర్స్ వర్క్ (ఎంఎస్ఎన్) రాష్ట్ర కార్యదర్శిగా మహబూబ్‌నగర్‌కు చెందిన అశ్విని నవదీప్ నియామకం కావడం అభినందనీయం. హన్మకొండలోని కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న మెడి సర్కిల్ కో ఆర్డినేటర్‌గా, కాకతీయ మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్‌ల సంఘం (జూడా) జాయింట్ సెక్రెటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వైద్య విద్యార్థుల సమస్యల సాధనలో చురుకైన పాత్ర పోషిస్తున్న నవదీప్‌ను ఐఎంఎ రాష్ట్ర నాయకత్వం గుర్తించి ఎంఎస్ఎన్ రాష్ట్రకార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**నిరంతరం శ్రమిస్తా .. నవదీప్**

రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు నిరంతరం శ్రమిస్తానని రాష్ట్ర మెడికల్ స్టూడెంట్స్ వర్క్ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన అశ్విని నవదీప్ అన్నారు. వైద్య విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఐఎంఎ సహకారం, ఎంఎస్ఎన్ కమిటి సమన్వయంతో ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు ప్రాతినిధ్యం చేస్తూ వాటి పరిష్కారం కోసం తనదైన శైలిలో కృషి చేస్తానని అన్నారు. ఐయంఎ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని అన్నారు. కాగా తన నియామకానికి సంపూర్ణ సహకారం అందించిన ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా. పి. కాళీప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి డా. విజయ్‌రావు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డా. రాజేంద్రకుమార్ యాదవ్‌లకు ఈ సందర్భంగా నవదీప్ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా అశ్విని నవదీప్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకం కావడం పట్ల పలువురు వైద్య విద్యార్థులు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## బిటిఎం సేవా ఫౌండేషన్ ప్రారంభోత్సవం



విద్యార్థులను సన్మానించిన దృశ్యం

**మాగనూరు,మే 20 ప్రభాతవార్త :** గుడెబల్లూరు గ్రామంలోని శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో బిటిఎం సేవ ఫౌండేషన్ ప్రారంభోత్సవంలో భాగంగా కృష్ణ, మాగనూరు, మక్తల్ మండలంలో గల ప్రతి స్కూల్ నుండి పదవ తరగతిలో ఫస్ట్, సెకండ్ వచ్చిన విద్యార్థులకు అలాగే ఇంటర్‌లో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థులకు బిటిఎం సేవా ఫౌండేషన్ తరపున బిటిఎం సేవ ఫౌండేషన్ ప్రతిభ అవార్డులను చిరు జ్ఞాపిక, మెమెంటో ఇచ్చి సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు బాంధవుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, రచయిత పులిరాజు వివిధ పాఠశాలల నుంచి ముఖ్యమైన ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగింది. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కూడా విద్యార్థులకు భవిష్యత్తులో ఎలా ముందుకు పోవాలో తమ మాటల ద్వారా స్ఫూర్తిని నింపడం జరిగింది. అలాగే బిటిఎం సేవ ఫౌండేషన్ చైర్మన్ తిమ్మయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో నా వంతు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు ఈ ఫౌండేషన్ ద్వారా మా టీంతో కలిసి చేస్తానని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో టీం సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించాలి..

**మహబూబ్‌నగర్ జిల్లాలో 21 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష హాజరు కానున్న 10,304 విద్యార్థులు**

**పరీక్షా నిర్వాహకులతో డిఐఈఓ శ్రీధర్ సుమన్ సమావేశం**




మాట్లాడుతున్న డిఐఈఓ శ్రీధర్ సుమన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 20 ప్రభాతవార్త :** ఈనెల 24 నుంచి జూన్ 1 వరకు నిర్వహించనున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను బోర్డు ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ ఆదేశించారు. సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీఎస్, డిపార్టుమెంటల్ అధికారులు, కస్టోడియన్లకు పూర్తిస్థాయి శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ, జిల్లాల 21 పరీక్ష కేంద్రాలలో మొదటిసంవత్సరం 6585 మంది, రెండవ సంవత్సరం 3,719 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 10,304 మంది పరీక్షలకు హాజరవుతున్నారని పరీక్షలు ఉదయం 9 గం.ల నుంచి 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5.30 గం.ల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు కోసం ఏర్పాటు చేయాలని , పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు ఉదయం 8 గం.లకు, మధ్యాహ్నం 1 గం.ల వరకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్ష వేళలకు ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్టీసి అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7 గం.లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్‌లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు తగు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సహాయంతో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మొబైల్ ఆప్ ద్వారా గైర్హాజరైన విద్యార్థుల సమాచారం బోర్డుకు పంపించడానికి టిఎస్‌బిఐఈ ఎం సర్వీసెస్ ఆప్ వినియోగం గూర్చి సవివరంగా తెలియజేశారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమామహేశ్వర్, రవిందర్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, కస్టోడియన్లు తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి మే 20 ప్రభాతవార్త:** హైదరాబాదులో సోమవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని బోయలగూడెం గ్రామానికి చెందిన బి.చిన్నప్ప తండ్రి బి.వెంకటేశ్ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన 1 లక్ష 10 వేలు రూపాయలు ఎల్‌ఓసి లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

## అర్జున్‌రాజ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే

**మక్తల్,మే 20 ప్రభాతవార్త :** పట్టణ కేంద్రంలో బీఎస్పీ నాయకులు కొండదొడ్డి అర్జున్ గుండెపోటుతో మృతి చెందారు. మరణవార్త తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పార్థీవ దేహానికి పూలమాలతో నివాళులర్పించి పూలమాలతో నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

## సామాన్యులకు అండగా ఉండాలి..

మొదటి పేజీ తరువాయి భాగం..

హాజరై సమస్యలను ఎస్పీకి తెలియజేసి ఆర్జీలను సమర్పించారు. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుదారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. సోమవారం మొత్తం 9 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహభావంగా మెలగాలని తెలిపారు.

## బాధితులకు చట్టప్రకారం న్యాయం అందించాలి:జిల్లా ఎస్పీ రితిరాజ్



**గద్వాల ప్రతినిధి మే 20 ప్రభాతవార్త :** సమస్యల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు చట్ట ప్రకారం న్యాయం జరిగేలా సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా రితిరాజ్, పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది బాధితుల నుంచి ఎస్పీ పిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పిర్యాదులపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని ఆదేశించారు ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోని, నివేదికను అందజేయాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం వచ్చిన పిర్యాదులలో కుటుంబ తగాదాలకు సంబందించి- 02 ,భూ వివాదాలు, గొడవలకు సంబందించి- 06,భార్యభర్తల తగాదాలకు సంబందించి- 02,అక్రమ రిజిస్ట్రేషన్ కు సంబంధించి- 01 ,ఇతర అంశాలకు సంబంధించి- 02,పిర్యాదులు వచ్చాయి.

## నాటు సారా రహిత తెలంగాణ సాధనే లక్ష్యం..

**దాడుల్లో పట్టుకున్న నల్లబెల్లం, బోలెరో వాహనం**



**కల్వకుర్తి, మే 20 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ ఈ.శ్రీధర్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలహసన్‌రెడ్డి ఆదేశాల మేరకే ఆగస్టు వరకు నాటుసారా రహిత తెలంగాణ సాధనే లక్ష్యంగా పనిచేయాలని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందులో నాటుసారా రహిత తెలంగాణ సాధనలో భాగంగా ఉమ్మడి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఏ.విజయ్ భాస్కర్‌రెడ్డి దిశానిర్దేశంలో ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఆదివారం రాత్రి కొల్లాపూర్‌కు చెందిన భాస్కర్‌శెట్టి, రాంబాబులకు చెందిన బోలెరో వాహనంలో 35 క్వింటాళ్ల నల్లబెల్లం, 1054 క్వింటాళ్ల నల్లబెల్లం, 30 కిలోల పట్టిక, 4లీటర్ల నాటుసారాను కల్వకుర్తి ఎక్సైజ్ పరిధిలో రఘుపతిపేట రోడ్డులో తరలిస్తుండగా వారిని పట్టుకొని వాహనాన్ని, నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్ల సీఐ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నాటుసారా రహిత తెలంగాణ సాధన కోసం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు, మీడియా అధికారుల సహకారంతో సార రహిత తెలంగాణ కోసం కలిసి పనిచేద్దామన్నారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సభ్యులు బాలకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి, సీఐ వెంకట్‌రెడ్డి, ఎస్ఐలు సృజన, నాగరాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయ రాములు విగ్రహ ఏర్పాటుకు కౌన్సిలర్ తీర్మానం చేయాలి

**మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు వినతి పత్రం అందజేసిన అఖిలపక్షం ఐక్యవేదిక**

వనపర్తి ప్రతినిధి మే 20 ప్రభాతవార్త : వనపర్తి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ సభ్యుల సమక్షంలో అచలపక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్ , ఎస్సీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, సిపిఐ కార్యదర్శి రమేష్ , టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్ తదితరులు ఈనెల 24 మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మూలమల్ల జయరాములు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని , దానికి సంబంధించిన తీర్మానాలు చేయాలని కోరడం జరిగింది దానికి స్పందించిన చైర్మన్ వైస్ చైర్మన్ ప్రసుతం ఎన్నికల కోడ్ ఉందని,దాని తర్వాత ఎమ్మెల్యే ని కలెక్టర్ ని సంప్రదించి సానుకులంగా నిర్ణయం తీసుకుంటామని తెలియజేయడంతో వారికి ధన్యవాదాలు తెలిపిన అచలపక్ష ఐక్యవేదిక నాయకులు ఈ సందర్భంగా అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ గతంలో కౌన్సిలర్ మీటింగ్ జరుగుతున్నప్పుడు ఈ విషయమై అప్పటి చైర్మన్ కౌన్సిల్ సభ్యుల సమక్షంలోనే వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు దానికి స్పందించలేదని, ఇప్పటివరకు స్వర్గీయ జయరాములు విగ్రహం నిర్మాణానికి తీర్మానం చేయకపోగా వారి పేరు మీదఉన్న పంచాయతీరాజ్ గెస్ట్ హౌజ్ లాక్కొని,ఆ పేరు తొలగించి ఆఫీసు భవనానికి తీసుకు న్నారని ఇలాంటి చర్యల వలన ప్రజలకు నాయకులు దూరమవుతారని వెంటనే మూలమల్ల జయరాములు స్మారకార్థం నిర్మించిన పంచాయతీరాజ్ గెస్ట్ హౌజ్ ను పునరుద్ధరించి వనపర్తి ప్రజలకు ,ప్రజా సంఘాలకు సౌకర్యం కల్పించాలని కోరారు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని, జిల్లా కలెక్టర్ ని, ఎన్నికల కోడ్ తర్వాత సంప్రదించి జయరాములు స్మారక గెస్ట్ హౌజ్ ను పునరుద్ధరించి, వారి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.


మున్సిపల్ చైర్మన్‌కి వినతిపత్రం ఇస్తున్న అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

## మమ్మల్ని ఆదుకోండి చేనేత కార్మికుల ఆవేదన



**గద్వాల ప్రతినిధి మే20 ప్రభాతవార్త:** చేనేత కార్మికులను పాలకులు, అధికారులు ఆదుకుంటారని ఎదురు చూస్తున్నామని సోమవారం విలేకరులతో కార్మి కులు ఆవేదన వ్యక్తం చేశారు. చేయూత,త్రిప్పు ఫండ్ పథకం, చేనేత భీమా పథకంల కాలపరిమితి ముగియకముందే సహాయం చేయాలని కోరుతున్నారు. కాలపరిమితి ముగుస్తుందే మోనని చేనేత కార్మికులు భయాందోళనకు గురవుతున్నారు.రెక్కాడితే డొక్కా డని నేత కార్మికుల ఆవేదనను ఆలకించి చేనేత కార్మికులు కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు నిదులు మంజూరు చేసి, యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీయం రేవంత్‌రెడ్డికి చేనేత కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నత్తనడకన గద్వాల ఈద్గా నిర్మాణ పనులు

### పట్టించుకొని ప్రజాప్రతినిధులు, అధికారులు



**గద్వాల ప్రతినిధి మే 20 ప్రభాతవార్త:** గద్వాల ఈద్గా నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయని కాంగ్రెస్ నాయకుడు ఎక్బాల్ సోమవారం అన్నారు. రాజకీయ నాయకులు, అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. ముస్లింలను ఓటు బ్యాంకుగా భావిస్తూ ముస్లింల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టక పోవడం విచారకరం. ఈద్గా నిర్మాణం ప్రారంభం అయ్యి 10 సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు పూర్తి కాకపోవడానికి స్థానిక రాజకీయ నాయకులు, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ముస్లింలు చర్చించుకుంటున్నారు. వెంటనేనాయకులు స్పందించినిర్మాణపనులు పూర్తి చేయిస్తారని కోరుతున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న

### మాజీ మంత్రివర్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు



**వనపర్తి మే 20 ప్రభాతవార్త:** బి.ఆర్.ఎస్ మైనారిటీ నాయకులు జహంగీర్ కోడలి వివాహం సందర్భంగా మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి రాజ్యసభ సభ్యులు రావుల.చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి ఫోన్ ద్వారా జహంగీర్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రావుల వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల,అశోక్ , కిషోర కుమార్ రెడ్డి, ముద్దాసర్, ఆటో యూనియన్ నాయకులు యాదయ్య, అనిల్, శ్రీను తదితరులు ఉన్నారు.

## బండారు రాధాకృష్ణ మృతి తీరని లోటు


రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ కౌన్సిలర్లు

**వనపర్తి టౌన్ మే20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 31 వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ దశ దినకర్మ లో పాల్గొన్న వనపర్తి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్స్‌కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బండారు రాధాకృష్ణ దశ దినకర్మ లో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించడం జరిగింది కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ కుటుంబానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది పాల్గొన్న నాయకులు వనపర్తి పట్టన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్‌చందర్ వనపర్తినియోజకవర్గం సమన్వయకర్త అక్కాకుల సతీష్ మున్సిపల్ కౌన్సిలర్స్‌బి. వెంకటేశ్వర్లు చీర్ల సత్యం విభూతి నారాయణ నందిమల్ల భువనేశ్వరి లక్ష్మీ రవి యాదవ్, జయసుధ మధు గౌడ్ వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ బాబు, పజిల్ ఆదిత్య, శాంతన్న,సురేష్ , కందికోట ,శ్రీను పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి ధరఖాస్తు చేసుకోవాలి

**వెల్దండ, మే20 ప్రభాతవార్త:** రైతులు తమ వ్యవసాయ పొలాల్లో పండ్ల తోటల పెంపకానికి ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో కుటుంబానికి 5 ఎకరాల లోపు భూమి కలిగి నీటి సౌకర్యం కలిగిన రైతులకు పండ్ల తోటల పెంపకం కొరకు ధరఖాస్తు చేసుకోవాలని, హరితహారంలో భాగంగా మొక్కలు నాటుటకై అంచనాలు తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్‌జీ, ఈసీ దేవేందర్, టీఏ రాజ్‌కుమార్, లక్ష్మీదేవి, శివలీల, సత్యనారాయణ, లింగంస్వామితో పాటు ఎఫ్‌లు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి

### బీడీ కార్మికుల కనీస వేతనం అమలుకై

# బీడీ కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

**• ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి సూర్యం**

**అమరచింత మే 20 ప్రభాతవార్త :** 1000 బీడీలకు 250 కనీస వేతన అమలుకై కార్మికులు ఉద్యమాలకు సిద్ధ కావాలని ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి, సూర్యం బీడీ కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో మార్క్స్ భవనంలో ఏర్పాటుచేసిన బీడీ కార్మికుల ఉమ్మడి జిల్లా సదస్సు ఏర్పాటు చేశారు ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బీడీ కార్మికులకు బీడీ ఫ్యాక్టరీ యజమానులను కోరిన పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీడీ కార్మికులకు పిఎఫ్, గ్రాడ్యువిటీ, ఇన్సూరెన్స్, వైద్యం కల్పించాలని జీవోలో ఉన్న యజమాన్యాలు బీడీ కార్మికులు హక్కులను కాల రాస్తున్నారని ఆయన అన్నారు.


బీడీ కార్మికుల సదస్సుకు హాజరైన బీడీ కార్మికులు


మాట్లాడుతున్న ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి సూర్యం

ఇప్పటికైనా బీడీ యజమానులు స్పందించి బీడీ కార్మికుల హక్కులను అమలు చేయాలని ఆయన వారిని కోరారు. బీడీ కార్మికులకు వెయ్యి బీడీలకు 250 ఇవ్వాలని రెండు సార్లు యజమానులతో చర్చలు జరిపిన యజమానులు ఒప్పుకోవడం లేదని యజమానులకు బీడీ కార్మికుల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు. ఈనెల 27న బీడీ యజమానులతో కూలి పెంపు చర్చలు ఉన్నాయని బీడీ యజమానులు కార్మిక సంఘాల డిమాండ్లను ఒప్పుకోకుంటే బీడీ కార్మిక సంఘాల ఆద్వర్యంలో ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోసామేలు,దేవదానం, అరుణ్‌కుమార్, కోళ్ల వెంకటన్న, సిరాజు, చంద్రన్న, హుస్సేన్ బి మంజుల, బాలయ్య, వెంకటేశ్వరమ్మ, దేవమ్మ, నరసింహులు, రామేశ్వరమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే జీవిత లక్ష్యాలను ఎన్నుకొని ముందుకు సాగాలి

**• గద్వాల జిల్లా ఎస్పి రితి రాజు**

**గద్వాల ప్రతినిధి మే 20 ప్రభాతవార్త:** విద్యార్థి దశ నుండే జీవిత లక్ష్యాలను ఎన్నుకొని ప్రణాళికతో చదువుతూ మందుకు వెళ్లాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు పోలీస్ సిబ్బంది, అధికారుల కుటుంబాలకు చెందిన విద్యార్థులు 10వ,ఇంటర్ మొదటి సంవత్సరం , ద్వితీయ సంవత్సరంలో పాస్ అయిన సందర్భంగా వారిని జిల్లా ఎస్పి అభినంది,జీవితంలో ఉన్నత స్థితికి చేరాలంటే మనం మంచి అలవాట్లను ఎలా అలవరుచుకోవాలి అనే అంశాలకు సంబందించి మిచ్ ఆల్బమ్ రచించిన ట్యూస్డేస్ విత్ మొర్రి జేమ్స్ క్లియర్ రచించిన అటామిక్ హాబిట్స్ అనే బుక్స్‌ను అందజేశారు. అనంతరం విద్యార్థుల గోల్స్ ను అడిగి తెలుసుకుని భవిష్యత్తులో మంచి లక్ష్యాలను సాధించేందుకు ఏలాంటి చదువులు అవసరం, ఏవిధంగా ముందుకు వెళ్ళాలో విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి మనిషి ఉన్నత లక్ష్యాలను చేరాలంటే అందుకు మంచి అలవాట్లకు జీవితంలో అలవర







చుకోవాలి అని అందుకు ట్యూస్డేస్ విత్ మొర్రి, అటామిక్ హాబిట్స్ బుక్స్ ఎంతగానో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు.విద్యార్థులు ఆబుక్స్‌ను చదివి మంచి అలవాట్లను అలవరచుకోవాలి అన్ని అన్నారు ఎవరూ కూడా చదువులో మార్కులు తక్కువ వచ్చాయని బాధ పడాల్సిన అవసరం లేదని, ఏ సబ్జెక్టులో అయిన మార్కులు తక్కువ వచ్చిన అదే సబ్జెక్టును మళ్లీ సాధన చేయ్యాలని తప్పకుండా అనుకున్న మార్కులు సాధిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంగ్లీష్ లాంగ్వేజ్ పై పట్టు సాధించాలని, అది భవిష్యత్ చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులకు సూచించారు. అలాగే తల్లితండ్రులు కూడా పిల్లలకు చదువు విషయంలో స్వేచ్ఛను ఇవ్వాలని తద్వార వారు లక్ష్య సాధనకు చేరేందుకు సులభతరం అవుతుందని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమ పిల్లలను బాగా చదవించి వారికి మంచి భవిష్యత్తు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 10వ, ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పూర్తిఅయిన పోలీస్‌కుటుంబాల పిల్లలు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద ప్రజల మెరుగైన వైద్యానికి ప్రభుత్వం భరోసా

**- కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్**

**కల్వకుర్తిటౌన్, మే 20 ప్రభాతవార్త:** పేద ప్రజల మెరుగైన వైద్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనందకుమార్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నేరటి చిరంజీవి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ సోమవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి మెరుగైన వైద్య చికిత్స కోసం రూ.2,50లక్షల ఎల్ఓసీని మంజూరు చేయిచంఇ బాధితుడికి అందించారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు షాన్‌వాజ్‌ఖాన్, నేరటి చిన్న, రాం పర్వతాలు, దామోదర్‌రెడ్డి, ఆంజనేయులు, కేశవులు, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.


ఎల్ఓసీ చెక్కును అందజేస్తున్న దృశ్యం

# తల్లిని మించిన దైవం లేదు

**- ఘనంగా తల్లిదండ్రుల పాద పూజ**

**వెల్దండ, మే20 ప్రభాతవార్త:** తల్లిని మించిన దైవం లేదని, ఆమె త్యాగం వెలకట్టలేనిదని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో తల్లిదండ్రుల పాద పూజ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఐక్యత ఫౌండేషన్, శృతిలయ కల్చరర్ అకాడమీ, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న నృత్య శిక్షణ శిబిరంలో సోమవారం తల్లిదండ్రుల పాద పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శృతిలయ కల్చరర్ చైర్మన్ చిత్తరంజన్, ముఖ్య సలహాదారులు శంకరయ్యతో కలిసి ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులకు పాద పూజ చేసుకునే అవకాశం లభించడం మనం అదృష్టంగా భావించాలని, కనిపించని దేవుళ్ల కన్న కనిపించే తల్లిదండ్రులకు జన్మంతా రుణపడి ఉండాలన్నారు. కార్యక్రమంలో అకాడమీ కార్యదర్శి వనంవిజయ్,అభినవ్‌రెడ్డి,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్‌రెడ్డి, రమేష్‌నాయక్, మల్లేష్, రఘు, రవి, లక్ష్మణ్, యూసుఫ్‌బాబా, శేఖర్, భాస్కర్, రాహుల్‌తో పాటు తదితరులు ఉన్నారు.


తల్లిదండ్రుల పాద పూజ నిర్వహిస్తున్న దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న వరప్రసాద్‌రెడ్డి

# చెరువులో పూడిక తీయడం వల్ల రైతులకు మేలు

**ఎంపిడిఓ ఆంజనేయులు**

**లింగాల,మే 20 ప్రభాతవార్త :** చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టడం ద్వారా నీటి నిల్వసామర్థ్యం పెరిగి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని వల్లభాపూర్ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన చెరువు పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మస్టర్లను తనిఖీ చేసిన ఆయన ఉపాధి హామీ సిబ్బందికి, కూలీలకు పలు సూచనలు చేశారు. పనికి వచ్చిన ప్రతి కూలీకి విధిగా మస్టర్ వేయాలని, పనికిరాని వారికి కూడా మస్టర్ వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్దేశిత కొలతల ప్రకారం ఖచ్చితంగా పనులు చేసిన వారికి మాత్రమే కూలీరేటు లభిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో నర్సరీని పరిశీలించారు. నర్సరీలోని మొక్కలకు తప్పనిసరిగా నీరందించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.


పూడికతీత పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ ఆంజనేయులు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసిన గోకారం కాంగ్రెస్ నేతలు


ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గోకారం గ్రామస్తులు

**కల్వకుర్తి, మే20 ప్రభాతవార్త:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఉమ్మడి వెల్దండ మండలం గోకారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి నిర్వహించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యేతో చర్చించారని,దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేను గ్రామ కాంగ్రెస్‌నాయకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి శ్రీను, నారోజు లింగాచారి, ఎండి. నిరంజన్, సత్యం,బాలకృష్ణ, సాధిక్,దామర్ల కృష్ణయ్య, దామర్ల రామకృష్ణ, దామర్ల ప్రశాంత్, ఎర్ర బాల్‌రాజా, ఎర్ర అంబేద్కర్, పరుశురాం, చిత్తారి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## జిఓ నంబర్ 361 ప్రకారం బిఎల్‌ఓలకు ఎన్నికల పారితోషికాన్ని చెల్లించాలి


ఆర్ఐకి వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ ఉపాధ్యాయులు

**తెల్కపల్లి,మే 20 ప్రభాతవార్త:** జిఓ నంబర్ 361 ప్రకారం బిఎల్‌ఓలకు ఎన్నికల పారితోషికాన్ని ఇవ్వాలని నాగర్‌కర్నూల్ జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని అంగన్‌వాడి ఉపాధ్యాయులు (బిఎల్‌ఓలు) మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని ఆర్ఐ రామస్వామికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ 2008 నుండి బిఎల్ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఈ అదనపు పనికి ప్రభుత్వం నెలకు రూ. 250లు ఇస్తామని జిఓ జారీ చేసిందని అప్పటి నుండి ఇప్పటి వరకు సంవత్సరానికి 2000 లేదా 3000 ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారని గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించినప్పుడు పది రోజులు అంగన్‌వాడి ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తూ సాయంత్రం లేదా ఉదయం ఇంటింటికి తిరిగి పోలింగ్ చీటీలు పంపిణీ చేసి పోలింగ్ తేది రోజు ఉదయం 5 గం.లనుండి రాత్రి 8 గం.ల వరకు విధులు నిర్వహిస్తే కేవలం రూ.250 ఇచ్చారని, ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో పాటు ఓపిఒలకు, పిఒలకు, ఎపిఒలకు, బిఎల్‌ఒలకు ఇంత ఇవ్వాలని 361 జిఓ జారీ చేశారని అందులో బిఎల్‌ఓలకు ఉన్న పారితోషికం రూ. 600లు ఉండగా మన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నటువంటి గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాలలో విధులు నిర్వహించిన బిఎల్ఓ అదేరోజు సాయంత్రమే రూ.600 నగదు చెల్లించారని నాగర్‌కర్నూల్ జిల్లాకు వచ్చేటప్పటికి రూ. 300లు మాత్రమే అకౌంట్లో వేశారని అన్నారు. అన్ని జిల్లాల్లో చెల్లించిన మాదిరిగా చెల్లించాలని వారు కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.చంద్రకళ, మండల నాయకురాలు సుకన్య, అక్బరీ, రేవతి, మంజుల, వి.సుజాత, కె.మంజుల, రామచంద్రమ్మ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మే 20 ప్రభాతవార్త:** చారకొండ మండలం చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన ఎలిమినేటి లింగయ్య కుమారుడు బన్నీ (18) అనారోగ్యంతో బాధపడుతూ 2 రోజుల క్రితం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి చంద్రాయన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ తరుపున రూ.13.500ల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాదగోని సాంబయ్యగౌడ్, మాజీ ఉప సర్పంచ్ పర్వతాలు,నాయకులు గడ్డమీది పెద్ద పెద్దయ్య, పర్వతలు ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**పెబ్బేరు మే20 ప్రభాతవార్త:** మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీ సమీపంలో ఉన్న జూరాల కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.స్థానికుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న ఎస్సై హరిప్రసాద్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మతిస్థిమితం లేని వ్యక్త లేక బిక్షాటన చేసుకునే వ్యక్తిలా ఉన్నాడనే అనుమానాలు పోలీసులు వ్యక్తం చేస్తు న్నారు. మృతునికి సంబంధించిన వివరాలు తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## కోట్లు ఖర్చు పెట్టిన ఏమిటి లాభం?

### ఆర్టీసీ బస్టాండ్‌లో నిలిచిన వర్షపు నీరు

**గద్వాల ప్రతినిధి మే 20 ప్రభాతవార్త:** గద్వాల బస్టాండ్ నిర్మాణం కోసం కోట్లు ఖర్చు పెట్టిన లాభం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత మూడు రోజులుగా వర్షపు నీరు నిలిచి ఉండడంతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు సోమవారం విలేకరులకు తెలిపారు. మురికి నీరు నిలిచి ఉండదంతో కంపు వాసన వస్తుందని, దీంతో దోమలు ఈగలు ముసురు కుంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. చిరుజల్లులకే బస్టాండు ప్రాంగణం చిత్తడవుతుంది. గద్వాల్ బస్టాండులో సమస్యలు తిష్టవేశాయి. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రయాణ ప్రాంగణఆవరణం మాత్రందారుణంగా తయారయింది. బస్టాండు ప్రాంగణమంతా గుంతలమయంగా మారిపోయింది.బస్సులు నిలుపు చినుకు పడిందంటే బురదమయంగా తయారయి కనీసం నడవ డానికి కూడా కష్టంగా మారింది. ఆర్టీసీ అధికారులు స్పందించి ఆవరణను శుభ్రంగా ఉంచాలని అధికారులు ప్రయాణికులు కోరుకుంటున్నారు.





# సుప్రీంకోర్టు ఆర్డర్‌ను బేఖాతరు చేయవద్దు

## ఆర్డిన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్..



కాప్రాలో తమ గోడు వినిపిస్తున్న ఆర్డిన్ అసోసియేషన్ సభ్యులు



పోలీసులకు వివరాలు అందిస్తున్న బాధితులు...

**కుషాయిగూడ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ తమ గోడును వినడం లేదని ఆర్డిన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ బలకాయ గిరి జిల్లా కాప్రా మండల కాప్రా సర్కిల్ పరిధిలోని సాకేత్ ఎదురుగా గల సర్వేనెంబర్ 152 లో గల తమ ప్లాట్లలోకి నిర్మాణం చేసుకోకుండా కొందరు అధికారులు కబ్జాకోరులకు అండగా నిలుస్తూ వత్తాసు పలకడం పై దాడి రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శనివారం సంబంధిత లేఔట్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రవీంద్రబాబు, కాంతిరెడ్డి, అరుణ ప్రసాద్, సుబ్రహ్మణ్యంలతోపాటు ప్రముఖ న్యాయవాది సుంకరి నరేష్ లు మాట్లాడుతూ 1995లో కూడా లేఔట్ గా ఏర్పడిన స్థలంలో గ్రామం ప్లాట్లను కొనుగోలు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు కాబడిన స్థలం లో ప్రైవేటు పట్టాదారు కొనుగోలు చేసి కూడా లేఔట్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హుడా లేఔట్ ఏర్పాటుకు నిబంధనల ప్రకారం అప్పటి రాష్ట్ర పతికి మాడిగేషన్ డేడ్ సైతం ఏర్పాటు చేశామని వివరించారు. 1995-96లో తాము కొనుగోలు చేసిన ప్లాట్లకు ఇంటి నిర్మాణానికి బ్యాంకుల ద్వారా రుణాలు సైతం మంజూరు అయ్యాయని వివరించారు. కొందరు కబ్జాదారులు స్థలంపై కన్నేసి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాక్రాంతం చేయడానికి కబ్జాదారులు చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పికొట్టేందుకు హైకోర్టు సుప్రీంకోర్టు సైతం ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు సైతం ఇట్టి స్థలము ప్లాట్ యజమానులది అంటూ తీర్మానం చేసినప్పటికీ అట్టి జడ్జిమెంట్ను సైతం కొందరు అధికారులు భేకాతలు చేస్తూ తమపై దయ లేకుండా నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇస్రో కేంద్ర సంస్థలో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం సమకాలికంగా పనిచేసిన సైంటిస్టులము మేము మా ప్లాట్లను కాపాడుకోవడానికి 30 సంవత్సరాలు గడిచిందని ఇప్పటికే కొందరు బాధితులు వయోభారం చేత అనారోగ్యం చేత ఆవేదనతో మరణించారని మేము సైతం చావడానికి సిద్ధంగా ఉన్నామని ఇప్పటికైనా మా ప్లాట్లు మాకు ఇవ్వాలంటూ బాధితులైన సీనియర్ సిటిజన్లో పోలీసులను రెవెన్యూ అధికారులను మొరపెట్టుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, మేకల నవీన్ నాయుడు, తమ క న్యాయవాది సుంకరి నరేష్లు రుద్ద బాధితులకు అండగా నిలిచారు. సమావేశంలో పంచ నాటే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఫెన్సింగ్ కొరకు ఏర్పాటు చేసిన జెసిబి డీసీఎంలను సైతం పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కుషాయిగూడ ఏసీపీ మహేష్ గౌడ్, జవహర్ నగర్ కుషాయి గూడ ఇన్స్పెక్టర్లు నాగరాజు వీరస్వామి సబ్ ఇన్‌స్పెక్టర్లు ఇద్రిస్, వెంకన్న, భద్రయ్యలతోపాటు సుమారు 50 మంది పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పనులను నిలిపివేశారు. కోర్టు ఆర్డర్‌ను సైతం లెక్కచేయకుండా ప్రశాంతంగా రాము సమావేశం జరుపుతుండగా పోలీసులు అత్యుత్సాహం చూపించి తమను పెట్టిన ఇబ్బందికిగాను సంబంధిత అధికారులపై కోర్టు ద్వారా కేసులు నమోదు చేయిస్తామని న్యాయవాది సుంకరి నరేష్, మేకల నవీన్ నాయుడు, అనిల్‌లు పేర్కొన్నారు.

# బడంగ్‌పేట్‌లోకి బాలాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం

## మార్చిన కార్యాలయం నుండి రెవెన్యూ సేవలు ప్రారంభం



సిబ్బందితో కలిసి కార్యాలయంలో పూజలు చేసిన ఎమ్మార్వో మాధవిరెడ్డి
చిత్రంలో బాలాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం

**సరూర్‌నగర్, మే 20 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్‌లో బాలాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం ఏర్పాటైంది. బాలాపూర్‌నుండి బడంగ్‌పేట్‌కు తరలించిన కార్యాలయం నుండి సోమవారం రెవెన్యూ సేవలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం తహశీల్దార్ మాధవిరెడ్డి తన సిబ్బందితో కలిసి కార్యాలయంలో లాంఛనంగా పూజలు చేసి కొత్తగా షిఫ్ట్ అయిన కార్యాలయం నుండి విధులు ప్రారంభించారు. అప్పట్లో బాలాపూర్‌లోని పాత గ్రామ పంచాయతీ భవనంలో మండల కార్యాలయాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. అయితే బడంగ్‌పేట్ దావూద్‌ఖాన్‌గూడలో కొత్తగా మున్సిపల్ కార్పొరేషన్ భవనం నిర్మాణమై అందులోకి బడంగ్‌పేట్‌లో నున్న కార్పొరేషన్ కార్యాలయాన్ని మార్చడంతో కొన్ని నెలలుగా ఆ భవనం ఖాళీగా ఉంటున్నది. ఇదిలా ఉండగా బాలాపూర్‌లోని మండల రెవెన్యూ కార్యాలయ భవనం పాతదై ఇరుకుగా ఉండడమే కాకుండా సరైన వసతులు లేకపోవడంతో అధికారులు బడంగ్‌పేట్‌లోని పాత మున్సిపల్ కార్పొరేషన్ భవనంలోకి మార్చాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో భవనాన్ని స్వాధీనం చేసుకొని రంగులు వేయించి పేరు రాయించి ఫర్నీచర్‌ను ఏర్పాటు చేయించి సిద్ధం చేశారు.

**ఎన్నికల కోడ్ ఉండడంతో నిరాడంబరంగా...** అయితే పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉండడంతో బడంగ్‌పేట్‌కు మార్చబడిన బాలాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం సాదాసీదాగా జరిగింది. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకుల సందడి లేకుండా నిరాడంబరంగా కార్యక్రమం జరగడం గమనార్హం. ఎమ్మార్వో మాధవిరెడ్డి సిబ్బందితో కలిసి పూజారితో పూజలు చేయించిన అనంతరం షిఫ్ట్ చేయబడిన కొత్త కార్యాలయం నుండి విధులు ప్రారంభించారు. మొత్తం మీద బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కేంద్రమైన బడంగ్‌పేట్‌లోకి బాలాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం రావడం విశేషం.

# ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, మే 20 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఎఇ బి.కిరణ్‌కుమార్ తెలిపారు. ఉప్పల్ విజయపురికాలనీ పీడర్ పరిధిలోని విజయపురికాలనీ, సాయిరాంకాలనీ, సాయిబాబాకాలనీ, హెచ్‌ఎండిఏ లేఅవుట్, బొప్పన్‌చెరువు మైసమ్మ గుడి, సృజనా స్కూల్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. అదే విధంగా ఉప్పల్ పీడర్ పరిధిలోని రాఘవేంద్రకాలనీ, లక్ష్మారెడ్డికాలనీ, సూర్యనగర్, హనుమసాయినగర్, సబ్‌రిజిస్ట్రార్ పాత ఆఫీసు పరిధిలో ఉదయం 10.30గంటలనుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. హెచ్‌ఎండిఏ పీడర్ పరిధిలోని ఉప్పల్ భగాయత్, కాలభైరవ ఆలయం, టిఎస్‌ఆర్‌లేన్, హెచ్‌ఎండిఏ లేఅవుట్ పరిధిలో సాయంత్రం 3గంటలనుంచి 4.30గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.

# ఆరోగ్యం విజ్ఞానం కోసం యోగా : ఇస్మాయిల్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఇస్మాయిల్ గురూజీ

**ఎల్.బి.నగర్, మే 20 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంచి వారికి నైతిక విలువలతో కూడిన యోగ విద్యను అందజేయాలనే ఉద్దేశంతో యోగాశిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్వధర్మయోగి,యోగా గురువు ఇస్మాయిల్ గురూజీ పేర్కొన్నారు. ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు బాలల వ్యక్తిత్వ వికాస యోగ శిక్షణా తరగతులను హుడా కాంప్లెక్స్‌లోని లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్లో ఇస్మాయిల్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. యోగాకు సంబంధించిన పోస్టర్ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ విద్యతో పాటుగా జీవిత పాఠాలు, విలువైన అంశాలను తీసుకొని విద్యార్థులకు ఈ నెల 22వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. నిత్యం రకరకాల మానసిక వత్తులతో బాధపడుతున్నటువంటి విద్యార్థులకు వాటిని అధికమించడానికి కావలసిన యోగ సాధన పద్ధతులు నేర్పిస్తూ మనసును ఆధీనంలో ఉంచుకోవడానికి రకరకాల అడిక్షన్స్ సెల్ఫోన్, కంప్యూటర్, టీవీ నుంచి బయటపడడానికి చక్కటి యోగ సాధన పద్ధతులు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రిల్ మాన్ క్రాంతి, యోగ సాధకులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి కోటి 90 లక్షలు మంజూరు : కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి



సిసి రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాగుల, ఎఇ ప్రతిజ్ఞ

**వనస్థలిపురం, మే 20 ప్రభాతవార్త:** డివిజన్‌లోని అన్ని కాలనీలలో సమస్యలను పరిష్కరించి ఆదర్శ డివిజన్‌గా వనస్థలిపురంను తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ నుండి అనురాధ కాలనీవరకు దాదాపు 12 కాలనీకు ఉపయోగపడేలా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఎఇ ప్రతిజ్ఞతో కలిసి కార్పొరేటర్ సోమవారం పరిశీలించారు. క్రిస్టియన్ కాలనీ నుండి అనురాధా కాలనీవరకు వర్షపు నీరు వెళ్లడానికి 1200 డయా పైప్ లైన్ల నిర్మాణం జరిగిందని, దీనిపై సిసి రోడ్డు నిర్మాణానికి సిఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రూ. 1 కోటి 90 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించి జూన్ చివరినాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ కాలనీ అధ్యక్షులు నర్సిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఈశ్వర్, ఇంద్రారెడ్డి, శ్రీనివాసరావు, సంతోష్‌కురుమ పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి : తీగల కృష్ణారెడ్డి



కరాటే విజేతను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, మే 20 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని యువత క్రీడల్లో రాణించి మంచి పేరు సంపాదించాలని మాజీ ఎమ్మెల్యే, నగర మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి సూచించారు. మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో సత్తా చాటి బంగారు పతకాన్ని సాధించిన బాలాపూర్ గ్రామానికి చెందిన రామోజు రాజేశ్వరిచారి సోమవారం మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్‌క్యాంపు కార్యాలయానికి వచ్చి తీగలను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి కరాటే విజేత చారిని సన్మానించి అభినందించారు. తాను హైదరాబాద్ మేయర్‌గా ఆ తర్వాత మహేశ్వరం ఎమెమ్మెల్యేగా ఉన్న సమయంలో క్రీడలను, క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహించానని తెలిపారు. తన స్వంత కాలేజీ అయిన టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీ క్యాంపస్‌లో ఏకంగా క్రికెట్ మైదానాన్నే ఏర్పాటు చేయించానని ఆయన వివరించారు. ప్రతిభ చూపే క్రీడాకారులకు ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు ఉండే విధంగా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం బిసి ఫెడరేషన్ కులాల ఇంఛార్జి వజ్రోజు రవీంద్రచారి, స్వర్ణకార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మణాచారి, కరాటే కోచ్ సంపత్‌కుమార్, టీం సభ్యులు కళ్యాణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**తుర్కయాంజాల్, మే 20 ప్రభాతవార్త :** తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 11 కెవిఎ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు తొలగించడానికి మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇంజాపూర్ ఎఇ ఆపరేషనల్ తెలిపారు. బాలాజీనగర్ పీడర్ పరిధిలోని మిధాని కాలనీ, ఇంజాపూర్, దుర్గానగర్ కాలనీ, బ్రాహ్మణపల్లి నుండి ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. అదే విధంగా సప్తగిరి పీడర్ పరిధిలోని ఇబ్రహీంపట్నం రోడ్‌లోని తొర్రూర్ నుండి కొహెడ్‌రోడ్, తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, కొహెడ్ గ్రామం, కొహెడ నుండి పెద్ద అంబర్‌పేట రహదారి ప్రాతం, ఉప్పర్‌గూడ గ్రామాల్లో ఉదయం 8.00 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

# జిహెచ్‌ఎంసి పనులు అడ్డుకున్న కాంట్రాక్టర్లు

**ఉప్పల్, మే 20 ప్రభాతవార్త :** జిహెచ్‌ఎంసిలో పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరుతూ జిహెచ్‌ఎంసి కాంటాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన ఉధృతమైంది. ఈ మేరకు సోమవారం ఉప్పల్ సర్కిల్లో జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేష్ తదితరులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్‌ఎంసిలో గత ఏడాదికాలంగా పనులు చేసిన తామ బిల్లులు ఇవ్వడం లేదని, బిల్లులు పూర్తిగా చెల్లించే వరకు పనులు చేపట్టేది లేదని నిరసన వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళన తీవ్రతరం చేస్తామని వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంట్రాక్ట్ అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

# ఉప్పల్ సర్కిల్‌లో చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయం..!

## అధ్వాన్నంగా డ్రైనేజీ వ్యవస్థ : పట్టించుకోని అధికారులు



ఉప్పల్ ప్రధాన రహదారిలో నీరు వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్న పోలీసులు



ఉప్పల్ మల్లికార్జుననగర్‌లో రోడ్లపై నిలిచిన వర్షం నీరు దృశ్యం.

**ఉప్పల్, మే 20 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలో చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయం అవుతున్నాయి. గత గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి పలు ప్రాంతాలు రోడ్లు వర్షం నీటితో నిండిపోయాయి. అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో నిత్యం వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వర్షం పడిన ప్రతిసారి ఉప్పల్ ప్రధాన రహదారిలో వర్షం నీరు వెళ్లేందుకు వీలు లేక రోడ్లపై భారీగా వర్షం నీరు నిలిచిపోతోంది. దీంతో విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్, లాఅండ్ఆర్డర్ పోలీసులు నీరు బయటకు పంపించేందుకు ప్రతిసారి తంటాలు పడుతున్నారు. ఒక వైపు ఎలివేటెడ్ కారిడార్ పనులు, మరో వైపు గుంతల రోడ్ల కారణంగా ఉప్పల్ ప్రధాన రహదారి అస్థవ్యస్థంగా తయారైంది. ఉప్పల్ చౌరస్తా నుంచి వరంగల్‌కు వెళ్లే రహదారిలో కారిడార్ పనుల కారణంగా గుంతల రోడ్ల వెంట నీరు నిలిచి వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు జోక్యం చేసుకుని పలు చోట్ల వర్షం నీటిని కాలువలోకి మళ్లించారు. ఇదిలా ఉండగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు పర్యవేక్షిస్తున్న ఆర్ అండ్‌బి అధికారులతోపాటు, జిహెచ్‌ఎంసి అధికారులు వర్షం నీటి విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పోలీసులు పేర్కొంటున్నారు. ప్రతి ఏటా నాలాలను పూడిక తీసేందుకు రూ.కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆచరణలో అమలు చేయడం లేదని పలువురు పేర్కొన్నారు.

**శభాష్ రాచకొండ పోలీస్ :** ఉప్పల్‌లో గత గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి రోడ్లపై నీరు నిలిచి ఇబ్బందులు పడుతుండడంతో పోలీసులు జోక్యం చేసుకుని నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. విధి నిర్వహణలో ఉన్న లాఅండ్ఆర్డర్ పోలీసులతోపాటు, ట్రాఫిక్ పోలీసులు వర్షం నీటిని తొలగించారు. పోలీసులు సేవలను పలువురు స్థానికులు అభినందించారు. వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు పోలీసులు తీసుకున్న చర్యలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

**మల్లికార్జుననగర్‌లో రోడ్లపై నిలిచిన వర్షం నీరు :** ఉప్పల్ డివిజన్ మల్లికార్జుననగ్ కాలనీలో గత గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి నల్ల చెరువుకు వెళ్లే కాలువ చెత్తాచెదారంతో నిండిపోవడంతో రోడ్లపై నీరు నిలిచి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నాలాలు పూడిక తీయకపోవడంతో వర్షం నీరు వెళ్లేందుకు వీలు లేక రోడ్లపై నీరు నిలిచిపోయిందని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై మున్సిపల్, జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని వారు ఆరోపించారు. అధికారులు సకాలంలో స్పందించి నాలాలు పూడిక తీయాలని వారు కోరుతున్నారు.

# ప్రభుత్వ స్థలంలో నిర్మించిన షెడ్డు కూల్చివేత



జేసీబీతో షెడ్డును తొలగిస్తున్న సిబ్బంది.

**హయత్‌నగర్, మే 20 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి పసుమాముల గ్రామం సర్వేనెంబరు 422 ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా వేసిన షెడ్డును సోమవారం అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ అధికారులు తొలగించారు. ప్రభుత్వ భూమి పక్కనే పట్టాభూమి ఉండడంతో ఇదే అదునుగా భావించిన ప్రైవేటు వ్యక్తులు అందులో షెడ్డును నిర్మించారు. దీనిపై ఫిర్యాదు రావడంతో విచారణ జరిపిన రెవెన్యూ అధికారులు సదరు షెడ్డును సోమవారం కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలను ఆక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పారిశుద్ధ్య కార్మికులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : కార్పొరేటర్ కళ్లెం



పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి తదితరులు

**హయత్‌నగర్, మే 20 ప్రభాతవార్త:** కార్మికులు మెరుగైన పారిశుద్ధ్య సాధనకు కృషిచేయాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. కాలనీలలో చెత్తచెదారాలు పేరుకుపోయి దోమలు, దుర్గంధం ఎక్కువైపోతోందన్న ఫిర్యాదు మేరకు ఆయన సోమవారం డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్మికులతో మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు విధినిర్వహణలో నిర్లక్ష్యం చూపుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పారిశుద్ధ్య లోపాల కారణంగా వ్యాధులు ప్రభలే అవకాశాలున్నాయన్నారు. వర్షాకాలం ఆరంభమవుతున్న నేపథ్యంలో కార్మికులు విధుల్లో అలసత్వం చూపితే చర్యలకు సిఫారసు చేయాల్సి వస్తోందని హెచ్చరించారు.

# వడ్డెర వృత్తిదారులకు పూర్తి హక్కులు కల్పించాలి : వరికుప్పల ఎల్లస్వామి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు ఎల్లస్వామి తదితరులు

**తుర్కయంజాల్, మే 20 ప్రభాతవార్త:** క్వారీలు, గుట్టలపై వడ్డెర వృత్తిదారులకు పూర్తి హక్కులు కల్పించాలని ఇబ్రహీంపట్నం ఇంద్రారెడ్డినగర్ వడ్డెర వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు వరికుప్పల ఎల్లస్వామి, కార్యదర్శి దండుగుల రాజు డిమాండ్ చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నేటికి 76 ఏళ్లు గడచినా వడ్డెర వృత్తిదారుల బతుకులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వారీలపై, గుట్టలపై హక్కులు పూర్తిగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయని, దీంతో వడ్డెరల జీవితాలు నాశనమై పోతున్నాయని అన్నారు. వడ్డెరలకు క్వారీలపై, గుట్టలపై హక్కులు కల్పిస్తేనే వారి జీవితాలు బాగుపడతాయని అన్నారు. ప్రభుత్వం ఈ దిశగా అలోచించి నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 50 ఏళ్లు నిండిన ప్రతి వడ్డెర వృత్తిదారుడికి పెన్షన్ ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. వీలైనంత త్వరగా వడ్డెర ఫెడరేషన్ కు చైర్మన్ నియమించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెర సొసైటీలకు లోన్లు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టుల్లోనూ 30 శాతం పనులు ఇచ్చి కేటాయించి, రూ.5 కోట్ల వరకు ఎలాంటి ఈఎండీ లేకుండా పనులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పని చేస్తున్న సమయంలో అనేక మంది ప్రమాదాలకు గురై కాళ్లు, చేతులు కోల్పోయి వికలాంగులుగా మారుతున్నారని, కొంత మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, ఈ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. చనిపోయిన వడ్డెర వృత్తిదారులకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తి దారులకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. వడ్డెర వృత్తిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దండుగుల పెద్ద రాజు, మల్లేష్, రమేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నివాస ప్రాంతాల్లో హాస్టళ్లను తొలగించాలి

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా హాస్టళ్లు



డ్రైనేజీ సమస్యలను చూపిస్తున్న కాలనీ ప్రతినిధులు

**వనస్థలిపురం, మే 20 ప్రభాతవార్త:** నివాస ప్రాంతాల్లో ఉన్న వాణిజ్య హాస్టళ్ల వల్ల తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని హాస్టళ్లను తొలగించడానికి తగు చర్యలు తీసుకోవాలని హయత్‌నగర్ సర్కిల్ జిహెచ్‌ఎంసి డిసిని బిఎన్‌రెడ్డి నగర్ సంక్షేమ సంఘం నాయకులు కోరారు. డివిజన్‌లోని కాలనీలో దాదాపు 700 గృహ నివాస సముదాయాలు ఉన్నాయని, కాలనీలో ఉన్న వాణిజ్య లేడీస్ హాస్టళ్ల మూలంగా సమస్యలు తలెత్తుతున్నాయని సంక్షేమ సంఘం నాయకులు టి.పురుషోత్తంరెడ్డి, ఎం.దానరాజ్‌లు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా లేడీస్ హాస్టళ్ల మూలంగా సాయంత్రం 6 గంటలు దాటితే శృంగార పార్కులుగా మారుతున్నాయని, అమ్మాయిలను కలవడానికి వచ్చే అల్లరిమూకల మూలంగా కాలనీవాసులు, మహిళలు బయటకు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ విషయాన్ని హాస్టళ్ల యజమానుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని, మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అని గొడవకు దిగుతున్నారని సంక్షేమ సంగం నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా హాస్టళ్లు మారుతున్నాయని ఆరోపించారు. మరో ముఖ్యమైన సమస్య డ్రైనేజీ సమస్య తలెత్తుతుందని, డ్రైనేజీ పొంగి రోడ్లపై ప్రవహిస్తుందన్నారు. అమ్మాయిలను కలవడానికి వచ్చే యువకులు కాలనీవాసులపై దాడికి దిగుతున్నారని ఆరోపించారు. ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సమావేశంలో సంక్షేమ సంఘం ప్రతినిదులు నవీన్‌కుమార్, రాములు, రవికిరణ్‌రెడ్డి, నర్సిరెడ్డి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ప్రేమ్‌మహేశ్వరరెడ్డి

**ఎల్.బి.నగర్, మే 20 ప్రభాతవార్త:** నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులను గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. డివిజన్ పరిధి నేతాజీనగర్ సంస్కృతి స్కూల్ నుండి నేతాజీనగర్ చౌరస్తా వరకు నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజ్ పనులు సుమారు రూ.10లక్షల జలమండలి నిధులతో మంజూరైనట్లు కార్పొరేటర్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న భూగర్భడ్రైనేజ్ పైప్ లైన్ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. మౌలిక వసతులతో డివిజన్‌ను అభివృద్ధి చేసుకోగలిగామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ కౌశిక్, నేతాజీనగర్‌కాలనీ అధ్యక్షులు మూర్తియాదవ్, బీజేపీ డివిజన్ ప్రధానకార్యదర్శి ఏనుగు శ్రీధర్‌రెడ్డి, రఘునందన్‌జోషి, టీంకు తదితరులు పాల్గొన్నారు.

# మలక్‌పేట మహిళా సంఘం సమాజం నూతన అధ్యక్షురాలిగా అనురాధ



మహిళా సమాజం నూతన కమిటీ అధ్యక్షురాలు అనురాద, కమిటీ సభ్యులు

**మలక్‌పేట, మే 20 ప్రభాతవార్త:** మలక్‌పేట మహిళా సంఘం సమాజం నూతన అధ్యక్షురాలిగా వి.ఎస్.అనురాధ నియమితులయ్యారు. మలక్‌పేట మహిళా సమాజం సర్వ సభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షరాలిగా అనురాధ, వైస్ ప్రెసిడెంట్‌గా సిహెచ్. సుబ్బలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఆర్.కల్పన, వాణి ఉడిపి, కోఆర్డినేటర్లుగా ఆర్.బబిత, ఎం.నీరజ, చంద్ర, కోశాధికారిగా వాణిశ్రీభట్, కార్యవర్గ సభ్యులుగా నళినిసూద్, రాధా జాగృతి సౌమ్య, నాగలక్ష్మి, రేఖ, జ్ఞాన ప్రసూనాంబలు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షురాలు అనురాధ మాట్లాడుతూ మహిళలకు అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.